

## డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి సాహిత్యం వివరాలు

| | | |
|---|---|---|
| 1. | సీక్రెట్ డాక్ట్రిన్ ఉపన్యాసాలు | 375.00 |
| 2. | ఐశ్వర్యము యొక్క మానసికస్థితి | 160.00 |
| 3. | వేదమయ జీవనం | 56.00 |
| 4. | భారతీయ జీవితవిధానం | 33.00 |
| 5. | ప్రాక్టికల్ థియాసఫీ | 30.00 |
| 6. | శ్వాస ధ్యానము | 20.00 |
| 7. | నవ్యయుగావతరణకు ఏకాదశ పుష్పాలు | 18.00 |
| 8. | అనుగ్రహ మాలామంత్రము | 35.00 |
| 9. | యూనివర్సల్ మైండ్ | 100.00 |
| 10. | అమృతత్వ విద్య | 88.00 |
| 11. | రహస్య జ్యోతిర్విద్య | 120.00 |
| 12. | పతంజలి యోగసూత్రాలు | 10.00 |
| 13. | స్వర్ణయుగము మాసపత్రిక పాఠసంచికలు | 160.00 |
| 012. | సూర్య నమస్కారములు | 3.00 |
| 013. | టైమ్ అండ్ స్పేస్‌ని అధిగమించే ప్రక్రియ | 3.00 |
| 014. | కృష్ణ చేతనత్వం వైపు ప్రయాణం | 3.00 |
| 015. | పృథ్వీగ్రహానికి రక్షణా కవచం | 3.00 |
| 016. | నిరంతర మౌనము | 3.00 |
| 017. | ఒకే విశ్వము - ఒకే ధర్మము - ఒకే భాష | 3.00 |

ప్రతులకు: పి. సీతారాముడు, 7-3-14, నర్సయ్య అగ్రహారం, భీమవరం - 534 203. ఫోన్ నెం. 08816 - 231755, 9440753115.

# ఒకే విశ్వము
# ఒకే ధర్మము
# ఒకే భాష



డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ M.Sc., Ph.D.

ఎడిటర్: పి. సీతారాముడు

ప్రథమ ముద్రణ : 22.12.03.
ద్వితీయ ముద్రణ : 6.2.04.

వెల: రూ. 3.00 (పోస్టేజి అదనం)

ప్రతులకు:

పి. సీతారాముడు, H/o. శ్రీ కె. భాస్కరరావు, 7-3-14,
నర్సయ్య అగ్రహారం, భీమవరం - 534 203.
ఫోన్ నెం. 08816 - 231755, 9440753115.

ఎమ్. విజయా విశ్వనాథ్, ప్లాట్ నెం. 1, ఆంధ్రా బ్యాంక్
కాలనీ, మలక్‌పేట, హైదరాబాద్ - 500 036.
ఫోన్ నెం. 040 - 55821954

పబ్లిషర్స్:
విశ్వకర్మ పబ్లికేషన్స్, భీమవరం.

ప్రింటర్స్ :
సాయి ఆఫ్‌సెట్ ప్రింటర్స్, భీమవరం.



# ఒకే విశ్వము -
# ఒకే ధర్మము - ఒకే భాష

1998, ఆగస్టు 13, 14, 15 తేదీలలో జన్మాష్టమి
సందర్భంగా గుంటూరులోని సుకృతావిల్లాలో
మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసాలు నుండి

శ్రీ గుళ్ళపల్లి జయరూప్, Lexington, Kentacky,
U.S.A. వారి సౌజన్యంతో

ఓం ............... ఓం ............... ఓం ...............

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః

అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః

మనం చేసేటటువంటి అనేక కార్యక్రమాల్లో ఒక కార్యక్రమం ఏమిటంటే,

ఒక ఆధ్యాత్మిక తూఫాన్‌ని మనం లేవదీయాలి.

పాలిటిక్స్‌లో చెప్తూవుంటాం కదా, ఇందిరాగాంధీ వేవ్ అని, ఎన్టీ ఆర్ వేవ్ అని. అలాగ ఒక స్పిరిట్యువల్ వేవ్ ఇప్పుడు మనం తీసుకురావాలి.

***ఆ వేవ్ ఎలా ఉండాలి అంటే,***

"ఒకే విశ్వం, ఒకే ధర్మం, ఒకే భాష" ఏర్పడాలి.

ప్రపంచం ఆ స్థితికి ఇప్పుడు రావలసి ఉంది.

***ఎందుకు రావలసి ఉంది అంటే,***

కంప్యూటర్ టెక్నాలజీ ఇంతగా డెవలప్ అయిపోయిన తరవాత "ఒకే భాష" లేకపోతే సాఫ్ట్‌వేర్స్ డెవలప్



చేయటం కష్టం. ప్రపంచమంతా ఒకే భాష ఉంటే మనం హాయిగా వాటిని ఉపయోగించేసుకోవచ్చు.

❀ చెప్పే విషయం ఒకటే అయినా భాషలు మారిపోయేసరికి గందరగోళం అవుతోంది.

***రెండవది,***

"ఒకే విశ్వము .

మానవజాతి తనకి తెలియకుండా ఆ దిశ వైపు చాలా అద్భుతంగా ప్రయాణం చేస్తోంది. గాంధీగారి టైమ్‌లో కూడా సముద్రాన్ని దాటి మళ్ళా భారతదేశానికి తిరిగివస్తే ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సి వచ్చేది.

☺ ఇప్పుడు ఎంత తొందరగా ఈ దేశం నుంచి బయటపడితే మీకు అంత ఆనందం, అంత గొప్ప.

అక్కడ ఏం జరుగుతోంది? వన్ వరల్డ్, ఒకే ప్రపంచం, ఆ యాంగిల్‌లోకి మానవజాతి వెళుతోంది.

ధర్మం ఇంకా ఆ యాంగిల్‌లోకి రాలేదు. ధర్మం చాలా ఇండివిడ్యువలైజ్ అయిపోయింది.

❀ కానీ ప్రపంచానికి అంతటికీ పనికొచ్చేటటువంటి ఆ విశ్వధర్మము కోట్లాది సంవత్సరాలుగా భారత దేశంలో ఉంది. అది సనాతన ధర్మం.

ఒకే ధర్మం. అనేక ధర్మాలు అవసరం లేదు.

***అది ఇప్పుడిప్పుడే ఎందుకు బయటకు వస్తోందంటే,***

ఒకే విశ్వము, ఒకే భాష యొక్క అవసరం ఎప్పుడయితే మనిషి అనుభవంలోకి వస్తుందో, సహజం గానే ఆ తరవాత స్టెప్, "ఒకే ధర్మము".

ఏ విధంగా ఆ తరవాత స్టెప్ వస్తుంది అంటే, జియో-పోలిటిక్స్‌లాగే జియో-రెలిజియన్ అనే ఒక క్రొత్త పదాన్ని మీకు ఇంట్రడ్యూస్ చెయ్యాలి.

***జియోపాలిటిక్స్ ఏం చెప్తుంది అంటే,***

భూమి యొక్క భౌతికమైనటువంటి హద్దుల వల్ల, జాగ్రఫీ వల్ల పోలిటిక్స్ మారతాయి. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. అది అర్థమయితే మీకు మహాభారతం అర్థమవుతుంది. మహాభారతం అర్థ మయితే మానవ శరీరంలో జరిగేటటువంటి కొన్ని విచిత్రమైన పరిస్థితులు కూడా మీకు అర్థమవుతాయి.

మీరు ఉండే భౌతిక పరిస్థితుల వల్ల మీ శరీర ఆరోగ్యం మారుతుంది, మీ ఆలోచనా విధానం మారు తుంది. చాలా ఇరుగ్గా ఉన్న గదిలోను, చాలా విశాల మైన గదిలోను మిమ్మల్ని కూర్చోపెడితే మీ ఆలోచనా



విధానం ఎలా మారుతుంది అనే ఆ తేడా మీకు అర్థ మవుతుంది. అంటే, బాహ్య పరిస్థితులు, జాగ్రఫీ కూడా మీ ఆలోచనా విధానాన్ని మారుస్తుంది.

* భారతదేశము యొక్క భౌగోళిక పరిస్థితులు ఎంత అద్భుతమైనవి అంటే,

చేతనత్వము యొక్క
మార్పుల్ని గుర్తించగలిగే శరీర నిర్మాణం
ఒక్క భారతదేశంలోనే సంభవం.

ఇతర దేశాలలో సంభవంకాదు. దీనిని చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి, భారతీయులుగా పుట్టి నందుకు మీరు గర్విస్తారు.

మీరు ఒక అమెరికన్ శరీరంలోనో, ఒక జర్మన్ శరీరంలోనో, ఒక చైనీస్ శరీరంలోనో ఉండివుంటే, ఆధ్యాత్మికత పేరుతో మనం ఇప్పుడు మాట్లాడు కుంటున్న విషయాలను స్పష్టంగా అర్థం చేసుకోలేరు.

* దాని కొరకు కొన్ని ఎక్స్‌పెరిమెంట్స్ జరిగాయి. వాటిల్లో మన ఋషులే ఆ దేశపు శరీరాలను ధరించారు. ఒక క్రైస్ట్‌కాని, ఒక మహమ్మద్‌కాని అలాంటి వారే.

※ ఈ ఆధ్యాత్మికత అనేది భారతదేశంలో తప్ప ఇంక ఎక్కడా ఉండదు.

కానీ మాస్టారు ఏదో చెప్పారని మీరు యుద్ధానికి వెళ్ళిపోకండి. ఏం చెప్తున్నానో అర్థం చేసుకోండి.

మెడికల్ కాలేజికి వెళితేనే మీరు మెడిసిన్ చదవ గలరు. ఇంజనీరింగ్ కాలేజికి వెళితే ఇంజనీరింగ్ చదవ గలరు. కామర్స్ కాలేజికి వెళితే కామర్స్ చదవగలరు.

అలాగ భారతదేశపు విచిత్రమైనటువంటి భౌగోళిక సరిహద్దులలో జన్మించిన శరీరాలు మాత్రమే ఆధ్యాత్మికతను అనుభవించగలవు, ఆధ్యాత్మికతను చర్చించగలవు, ఆధ్యాత్మికతను అర్థం చేసుకోగలవు.

***అంతేకాకుండా,***

"అవతారాలు" అనే ఒక విచిత్రమైనటువంటి పదము ఇతర మతాలలో లేదు.

※ భగవంతుడి పుత్రులు, మెసెంజర్స్ ఉంటారు తప్ప, భగవంతుడే స్వయంగా మానవ శరీరంతో మన మధ్య తిరిగి, మన శరీరంలో కావలసిన మార్పులు తీసుకునిరావటానికి ప్రయత్నం చేయటం అనేది కేవలం ఈ దేశంలోనే సంభవం.



***అసలీ అవతారాలు ఏం చేస్తాయి?***

మానవ చేతనత్వము ఒకానొక స్థాయికి వచ్చాక ఇంక దానికి అర్థం అవటం మానేస్తుంది. అప్పుడు ఆ చేతనత్వానికి ఒక పుష్ ఇవ్వాల్సి వస్తుంది.

※ ఆ పుష్ ఇవ్వటానికి వచ్చినటువంటి చేతనత్వాన్నే మనం "అవతారము" అంటాం.

ఆ అవతారం చేసినటువంటి పనులను మనకి అర్థం అయ్యేటట్టు చెప్పటానికి ప్రయత్నం చేసినటు వంటి వ్యక్తులను ఋషులు అనికాని, గురువులు అని కాని అంటూవుంటాం.

※ కానీ కృష్ణుడు యొక్క ఆ శరీర నిర్మాణంలో ఉన్న అద్భుతం ఏమిటంటే, అటు చేతనత్వానికి పుష్ ఇవ్వగలిగాడు, ఇటు అర్థం కాని వాళ్ళకు అర్థ మయ్యేటట్టు తెలపటానికి ప్రయత్నం చేశాడు.

అంచేత నేను చెప్తోన్నదానిని చాలా జాగ్రత్తగా మీరు అర్థం చేసుకోండి. మనం అనేక రివల్యూషన్స్ని చూశాం. రష్యాలో జరిగింది, అమెరికాలో జరిగింది, ఇండియాలో గ్రీన్ రివల్యూషన్ అని జరిగింది, రకరకాల రివల్యూషన్స్, క్రాంతుల్ని చూశాం.

✵ ఇప్పుడు మనం చేతనత్వపు క్రాంతిని చూడబోతు న్నాం. అది ఇంత వరకూ ప్రపంచంలో ఎప్పుడూ జరగలేదు.

చేతనత్వము యొక్క స్థాయి, "మానవస్థాయి నుంచి అతి మానవ స్థాయికి వెళ్ళగలగటం" అనేది ఒక అద్భుతమైనటువంటి ప్రక్రియ అది.

ఆ ప్రక్రియ ఎప్పుడూ ప్రపంచంలో జరగలేదు కనుక అర్కిమెడిస్‌కాని, మిగతా సైంటిస్ట్‌లుకాని ప్రకృతిలో ఉండేటటువంటి నియమాలను అర్థం చేసుకుని ఆ నియమాలకు అనుగుణ్యంగా ఉండేవాటిని ఒప్పుకుంటాం, లేకపోతే ఒప్పుకోలేము.

✵ కానీ ఇది ప్రకృతికి అతీతమైన ఒక మార్పు.

మీరు దీనిని త్వరలో మీలోనే తెలుసుకోబో తున్నారు. ఏమిటా మార్పు? ఎందువల్ల ఆ మార్పు అవసరమైంది అనేదాన్ని కొంచెం అర్థం చేసుకోండి.

మూడు నాలుగేళ్ళ క్రిందట కమ్యూనికేషన్స్‌లో ఇంత డెవలప్‌మెంట్ లేదు. కానీ కంప్యూటరైజ్డ్ టెక్నాలజీ వచ్చేశాక కమ్యూనికేషన్స్‌లో ఊహించలేని మార్పులు వచ్చేశాయి. నాసా ఇన్‌స్టిట్యూట్ యొక్క సైంటిస్ట్‌లు



మూడు సంవత్సరాలు క్రిందట సూర్యుడులో జరిగిన ఒక విచిత్రమైనటువంటి మార్పును గమనించారు. ఇది వరకు ఎప్పుడూ అది జరగలేదు. సూర్యుడులో ఒక పెను తుఫాను వీచి, అది భూమిని టచ్ చేస్తూ వెళ్ళి పోయింది. దాని వల్ల వచ్చేటటువంటి అనేక మార్పుల్ని ఆ సైంటిస్ట్‌లు రికార్డ్ చేశారు.

ఆ కంప్యూటరైజ్డ్ డేటా మనకి ఏం చెప్తోంది అనేది వాళ్ళు ఇంకా ఎనాలసిస్ చేయలేకపోయారు. ఇంత అద్భుతమైనటువంటి టెక్నాలజీ మనకు డెవలప్ అయినా, మానవీయ చేతనత్వము ఆ టెక్నాలజీని అరాయించుకోలేకపోతోంది. దీనిని చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. అది అర్థం చేసుకుంటే ఒక క్రొత్త ధర్మం ఎందుకు అవసరమైందో మీకు తెలుస్తుంది.

ఒక క్రొత్త ధర్మం ఎందుకు కావలసివచ్చింది అన్నప్పుడు ఇంతకూ ధర్మం అంటే ఏమిటంటే, ధర్మం అన్నా, యోగం అన్నా పూర్వపు భాషలో తేడా లేదు. ఈ మధ్య అయితే యోగానికి, ధర్మానికి తేడాలు వచ్చాయి కాని, లేకపోతే,

యోగవిద్య అన్నా, ధర్మం అన్నా ఒకటే.

❂ యోగవిద్యకి శ్రీకృష్ణుడు భగవద్గీతలో రెండు డెఫినిషన్స్ ఇచ్చాడు.

యోగః కర్మసు కౌశలమ్ (భ.గీ. 2-50)

మీరు ఏ పని చేసినా నీట్‌గా, ఎక్స్‌పర్ట్‌గా చేస్తే మీరు యోగులే.

అది మర్చిపోయాం మనం. గాయత్రీ మంత్ర జపం చేశామా లేదా, యజ్ఞం చేశామా లేదా, బొట్టు పెట్టుకున్నాడా లేదా, పిలక పెట్టుకున్నాడా లేదా, పసుపు రంగు బట్టలు వేసుకున్నాడా లేదా, ఇవి ధర్మానికి కొలబద్దలు అవుతున్నాయితప్ప, నువ్వు చేసేటటువంటి పనిని నీకంటే బాగా ఇంకొకళ్ళు చేయటానికి వీలు లేదు. యోగి అంటే వాడు. ఎక్స్‌పర్ట్.

యోగః కర్మసు కౌశలమ్ క్రిందన ఇంకొకమాట చెప్తాడు.

సమత్వం యోగ ఉచ్యతే (భ.గీ. 2-48)

ఆ రెండు లక్షణాలు ఇప్పుడు ఎందుకు అవసరం అవుతున్నాయి అంటే,

ఈ ఏరోప్లేను, కార్లు ఎందుకు వచ్చాయి? ఒక చోట నుంచి ఇంకొకచోటకి మీరు చాలా తొందరగా నిమిషాల మీద వెళ్ళిపోవటానికి.



❂ కానీ తొందరగా వెళ్ళి అక్కడ మీరు చేస్తోన్నటువంటి ఘనకార్యాలు ఏమిటో కొంచెం జాగ్రత్తగా ఆలోచించుకోండి. ఏం తేడాలు మీ చేతనత్వంలో వస్తున్నాయి? ఏ తేడాలు రావటంలేదు.

**కారణం ఏమిటంటే,**

ఈ మోడరన్ కమ్యూనికేషన్స్ దేని కొరకు సైంటిస్టులు అనబడే విచిత్ర ప్రాణులు ద్వారా ఆవిష్కరింపబడ్డాయో, దానికి ఉపయోగించుకోవటం లేదు.

**సైంటిస్ట్లని విచిత్ర ప్రాణులు అని ఎందుకు అంటానంటే,**

వాళ్ళు ఏం చేస్తున్నారో వాళ్ళకే తెలీదు. కనిపెట్టేస్తారంతే. కానీ యోగికి ఇది కనిపెట్టబోతున్నాను, ఇది చేయబోతున్నాను అని తెలుసు.

అంచేత సైంటిస్ట్‌లు అనబడేటటువంటి విచిత్ర ప్రాణులు అద్భుతమైనటువంటి విషయాలు కనిపెట్టేశారు. మీకు మూడ్ వచ్చేసింది, కారులో విజయవాడ వెళ్ళిపోయారు. లేకపోతే ఫ్లయిట్‌లో ఢిల్లీ వెళ్ళిపోయారు.

**వెళ్ళి ఏం చేస్తారు?**

ఇక్కడ చేసే బిజినెస్సే మళ్ళా అక్కడా చేస్తారు. ఆ తొందరగా వెళ్ళటం వల్ల మీ వ్యక్తిగతమైనటువంటి

జీవితంలో ఏదైనా మార్పు వస్తోందా? అది గమనించు కోండి. ఏమీ రావటంలేదు మీకు.

ఈ గందరగోళాలు అంతటికీ అదీ కారణం.

❋ ఆ అనీజినెస్, ఏదో మనం కోల్పోతున్నాం అనే భావన ఎందువల్ల వస్తోంది అంటే, ఈ స్పీడ్‌కి తగినటువంటి రెలిజియన్ మన దగ్గర లేదు.

ఆ స్పీడ్ ఇన్‌స్టంట్ రెలిజియన్
భగవద్గీతలో మాత్రమే మనకు దొరుకుతుంది.

❋ ఇంకా కొన్ని నిమిషాలలో యుద్ధం మొదలవ బోతోంది అన్నప్పుడు ఏమీ తెలియని గందరగోళ స్థితిలోంచి అంతా తెలిసినటువంటి యోగస్థితికి అర్జునుడు ఎదగగలుగుతాడు. ఆ ఫాస్ట్‌నెస్!

అది ఈ జన్మాష్టమినాడు మీరు ఎందుకు సాధించలేరు? కాస్త మత్తుని వదిలించుకుని అర్థం చేసుకోగలిగితే ఈ క్షణంలోనే మీరు కూడా అర్జునస్థితికి వెళ్ళిపోగలుగుతారు.

❋ అంచేత దేనినయితే మనము సనాతన ధర్మము అని పిలుస్తున్నామో, అదే రాబోయే కాలంలో వచ్చేటటువంటి "ఒకే ధర్మము".



దానిని హిందూ ధర్మము అని పిలవటం వల్ల గందరగోళాలు వస్తున్నాయి. సనాతన ధర్మం అంటే అసలు గొడవలు ఉండవు.

❋ అతి ప్రాచీనమైనటువంటి ఆ ధర్మము మీ ఫాస్ట్ లైఫ్ కంటే ఫాస్ట్ లైఫ్.

అంచేత ప్రపంచంలో ఈనాడు ఒకే విశ్వము, ఒకే ధర్మము, ఒకే భాష ఏర్పడటానికి జరుగుతోన్న కార్యక్రమాలను మీరు అవగాహన చేసుకొని, వాటిల్లో మీరు చాలా యాక్టివ్‌గా పాలుపంచుకుంటారని ఆశిస్తూ,

స్వస్తి.